# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :193 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 08-10-2025 | పేజీలు:4 వెల: 2.00


## చోరీకి గురైన 40 వేల ఫోన్లు చైనాకు స్మగ్లింగ్

లండన్ : ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ఓ గ్యాంగ్ గుట్టును బ్రిటన్ పోలీసులు విప్పారు. బ్రిటన్ నుంచి దొంగలించిన సుమారు 40 వేల ఫోన్లను చైనాకు స్మగ్లింగ్ చేసినట్లు ఆ గ్యాంగ్‌పై ఆరోపణలు ఉన్నాయి. దొంగతనానికి గురైన ఓ ఐఫోన్ కేసును చేధిస్తున్న పోలీసులకు ఆ గ్యాంగ్ విషయాలు బయటపడ్డాయి. గత ఏడాది ఓ అంతర్జాతీయ ఫోన్ దొంగల ముఠా సుమారు 40 వేల మొబైల్ ఫోన్లను స్మగ్లింగ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో 18 మందిని అరెస్టు చేశారు. చోరీకి గురైన సుమారు రెండు వేల ఫోన్లను రికవరీ చేశారు. లండన్‌లో ఫోన్ చోరీ ఘటనలు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. అంతర్జాతీయ టూరిస్టులతో కిటకిటలాడే లండన్‌లో ఫోన్ చోరీ కేసులు అధికం అవుతున్నాయి. ఫోన్ దొంగల ముఠాను పట్టుకునే క్రమంలో లండన్‌లోని సుమారు 28 ప్రాపర్టీల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఓ ఐఫోన్ చోరీ కేసులో దర్యాప్తు చేపడుతున్న సమయంలో ఆ ఫోన్ లింకు హీత్రూ ఎయిర్‌పోర్టుకు వెళ్లింది. అక్కడ తనిఖీ చేసిన అధికారులకు ఆ ఫోన్ ఓ బాక్సులో ఉన్నట్లు గుర్తించారు.

## మంత్రి పొన్నంపై పార్టీ అధిష్ఠానానికి అడ్లూరి లక్ష్మణ్ ఫిర్యాదు..



హైదరాబాద్: సహచర మంత్రిని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో దుమారం రేపుతున్నాయి. మినిస్టర్లు పొన్నం, వివేక్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవం ఉంటుందని, ఇప్పటికైనా తన తీరు మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలంటూ వ్యాఖ్యానించారు. తాను పక్కనే కూర్చుంటే లేచి వెళ్లిపోవడమేంటని, సహచర మంత్రిని ఆ మాట అంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్‌ను నిలదీశారు. మాదిగలు అంటే అంత చిన్న చూపా అని ప్రశ్నించారు. అంతటితో ఆగని మంత్రి లక్ష్మణ్.. పొన్నం తీరుపై పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు లేఖ రాశారు. త్వరలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గేను కలుస్తానని స్పష్టం చేశారు. రేపటిలోగా పొన్నం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.మరోవైపు వివాదం ముదురుతుండటంతో పీసీసీ రంగంలోకి దిగింది. మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్‌తో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. విభేదాలను పక్కనపెట్టి కలిసి పనిచేస్తారని ఆశిస్తున్నానని చెప్పారు. అదేవిధంగా ఇరురు మంత్రులతో సమావేశం కావాలని పీసీస నిర్ణయించింది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని సమాచారం అందించింది. మరోవైపు మంత్రి శ్రీధర్ బాబుకు పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఫోన్ చేశారు. ఇద్దరితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.

దళితులంటే అంత చిన్న చూపా?..

కాంగ్రెస్ మంత్రుల మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. తనను ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్ , వివేక్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సంచలన ఆరోపణలు చేశారు. జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవం ఉంటుందని, ఇప్పటికైనా తన తీరు మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలంటూ వ్యాఖ్యానించారు. తాను పక్కనే కూర్చుంటే లేచి వెళ్లిపోవడమేంటని, సహచర మంత్రిని ఆ మాట అంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్‌ను నిలదీశారు. మాదగిలు అంటే అంత చిన్న చూపా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంత్రి అడ్లూరి వీడియోను విడదల చేశారు.'నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు. పొన్నం ప్రభాకర్ మాదిరిగా నాకు అహంకారంగా మాట్లాడటం రాదు. నా వద్ద డబ్బులు లేవు. పొన్నం ఆయన తప్పు తెలుసుకుంటాడు అని అనుకున్నాను. నేను కాంగ్రెస్ జెండా నమ్ముకున్న వాడిని. మంత్రిగా మూడు నెలల పొగ్రెస్ చూసుకోండి. నేను మాదిగను కాబట్టి నాకు మంత్రి పదవి వచ్చింది. పొన్నం మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలి. నేను మంత్రి కావడం, మా సామజిక వర్గంలో పుట్టడం తప్పా?. నేను త్వరలోనే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ని కలుస్తా. నేను పక్కన కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నాడు. నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు. ఇది ఎంత వరకు కరెక్ట్' అంటూ ప్రశ్నలు సంధించారు. దళితులు అంటే చిన్న చూపా? అని ప్రశ్నించారు. దీంతో, కాంగ్రెస్ పార్టీలో ఆయన వ్యాఖ్యలు తీవ్ర కలకలం సృష్టించాయి.

## విజయశాంతి సంచలన వ్యాఖ్యలు..



హైదరాబాద్,జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, ఎమ్మెల్సీ విజయశాంతి ప్రతిపక్ష పార్టీలపై సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలుగుదేశం పార్టీ (టిడిపి)తో పాటు భారతరాష్ట్ర సమితి (బిఆర్ఎస్), భారతీయ జనతా పార్టీ (బిజెపి)లు కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకునేందుకు "అవినీతిపరమైన రాజకీయ ఒప్పందాలు" చేసుకున్నాయని ఆమె తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

"అనైతిక పొత్తులు" అంటూ ధ్వజం

కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్‌లో గెలుపు ఖాయమని గ్రహించడంతోనే బిఆర్ఎస్, బిజెపిలు రహస్యంగా చేతులు కలిపాయని విజయశాంతి ఆరోపించారు. ఈ కుట్రలో టిడిపి కూడా పరోక్షంగా భాగమైందని ఆమె వెల్లడించారు. బిజెపితో పొత్తులో ఉన్న టిడిపి, ఉపఎన్నిక నుంచి తప్పుకోవడం మిత్ర ధర్మమని పైకి చెబుతున్నా, వాస్తవానికి తన కార్యకర్తలను బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయమని గోప్యంగా ఆదేశించిందని ఆమె ఆరోపించారు. "ఇది కూటమి నైతిక విలువలకు విరుద్ధమైన చర్య. కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకునే కుట్ర," అని విజయశాంతి ఘాటుగా విమర్శించారు.

బిజెపి "డమ్మీ అభ్యర్థి" వ్యూహం

బిజెపి కూడా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో "డమ్మీ అభ్యర్థిని" బరిలోకి దింపిందని విజయశాంతి పేర్కొన్నారు. ఓట్ల విభజన ద్వారా తమ రహస్య మిత్రపక్షమైన బిఆర్ఎస్‌కు లాభం చేకూర్చడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ ఎదుగుదలను అడ్డుకునేందుకు బిఆర్ఎస్-బిజెపి-టిడిపి మధ్య జరుగుతున్న ఈ రాజకీయ నాటకాన్ని జూబ్లీహిల్స్ ప్రజలు తెలుసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

రాములమ్మ లాజిక్‌పై విమర్శలు

అయితే, విజయశాంతి చేసిన ఈ వ్యాఖ్యలు, ముఖ్యంగా ఆమె ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే, ప్రతిపక్షాల నేతలు, నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. "ఇదెక్కడి లాజిక్ రాములమ్మ," అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి బాగుంటే, ఎవరు పొత్తు పెట్టుకున్నా భయమెందుకని ప్రశ్నిస్తున్నారు. తమ పార్టీ పనితీరుపై నమ్మకం లేకనే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఆరోపణలు చేయిస్తోందనే కామెంట్లు కూడా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని మీకు ఎవరు చెప్పారంటూ మరికొందరు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపు

విమర్శలు ఎలా ఉన్నా, కాంగ్రెస్ కార్యకర్తలందరూ ఈ కుట్రను ప్రజల్లోకి తీసుకువెళ్లి, నిజాలను వెలుగులోకి తీసుకురావాలని, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయానికి అహర్నిశలు కృషి చేయాలని విజయశాంతి పిలుపునిచ్చారు.సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నిక రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఒక పెద్ద పరీక్షగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయశాంతి ఆరోపణలు ఎన్నికల రాజకీయ ఉద్రిక్తతను మరింత పెంచాయి.

## ఎలక్ట్రిక్ వాహనాల ధరలపై కేంద్రమంత్రి శుభవార్త

న్యూఢిల్లీ,రాబోయే 4 నుంచి 6 నెలల్లో ఎలక్ట్రిక్ వెహికల్స్ ధరలు పెట్రోల్ వాహనాలతో సమానం అవుతాయని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇంధనం వల్ల పర్యావరణానికి హాని కలగడమే కాకుండా దిగుమతుల రూపంలో ఏడాదికి రూ.22 లక్షల కోట్లు ఖర్చవుతున్నాయని పేర్కొన్నారు.వచ్చే ఐదేళ్లలో భారత ఆటో మొబైల్ ఇండస్ట్రీని ప్రపంచంలోనే నంబర్ 1 చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల ధరలు రాబోయే నాలుగు నుండి ఆరు నెలల్లో పెట్రోల్‌తో నడిచే వాహనాల ధరలకు సమానంగా ఉంటాయని కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం అన్నారు. "శిలాజ ఇంధనాలపై భారతదేశం ఆధారపడటం ఆర్థిక భారం, ఎందుకంటే ఇంధన దిగుమతుల కోసం ఏటా రూ. 22 లక్షల కోట్లు ఖర్చు అవుతోంది. పర్యావరణ ప్రమాదం, దేశ పురోగతికి స్వచ్ఛమైన ఇంధన స్వీకరణ కీలకం" అని మంత్రి అన్నారు.రాబోయే 4-6 నెలల్లో ఎలక్ట్రిక్ వాహనాల ధర పెట్రోల్ వాహనాల ధరకు సమానంగా ఉంటుందని అన్నారు. "ఐదు సంవత్సరాలలో భారతదేశ ఆటోమొబైల్ పరిశ్రమను ప్రపంచంలోనే నంబర్ 1గా మార్చడమే మా లక్ష్యం. ప్రస్తుతం, అమెరికా ఆటోమొబైల్ పరిశ్రమ విలువ రూ. 78 లక్షల కోట్లు, చైనా రూ. 47 లక్షల కోట్లు, భారతదేశం రూ. 22 లక్షల కోట్లు 'అని గడ్కరీ తెలిపారు.మొక్కజొన్న నుండి ఇథనాల్ ఉత్పత్తి చేయడం



ద్వారా రైతులు అదనంగా రూ.45,000 కోట్లు సంపాదించారని మంత్రి చెప్పారు. "2027 నాటికి దేశంలోని మొత్తం వేరు చేయబడిన ఘన వ్యర్థాలను రోడ్డు నిర్మాణంలో ఉపయోగించాలని, తద్వారా వ్యర్థాల నుండి విలువను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్న కార్యక్రమాన్ని మేము ప్రారంభించాము" అని ఆయన అన్నారు. ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, తగిన జ్ఞానంతో అభివృద్ధి కోసం భవిష్యత్తు దృక్పథం ప్రస్తుత అవసరమని, భారతదేశం యొక్క బలం ఇతర దేశాలతో పోలిస్తే దాని యువ, ప్రతిభావంతులైన మరియు నైపుణ్యం కలిగిన మానవశక్తిలో ముందు ఉందని మంత్రి అన్నారు.

## రాజ్యసభ సీటు కోసం ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నారు..



చెన్నై: ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం చీఫ్, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ పై బీజేపీ నేత అన్నామలై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కరూర్ తొక్కిసలాట ఘటనలో ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడటంపై మండిపడ్డారు. కమల్ అధికార డీఎంకేకి అనుకూలంగా ఉన్నారని ఆరోపించారు. రాజ్యసభ సీటు కోసం తన ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.గతనెల 27న కరూర్‌లో టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీ విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యం లో స్థానిక డీఎంకే నేతలతో కలిసి కమల్ కరూర్ వెళ్లారు. అక్కడ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వంపై, పోలీసులపై ఆయన ప్రశంసలు గుప్పించారు. 'ఈ ఘటన జరగడం బాధాకరం. ఇది పరిపాలన తప్పు కాదు. పోలీసులు తమ విధిని నిర్వర్తించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చాలా గౌరవంగా వ్యవహరించారు' అంటూ పేర్కొన్నారు. కమల్ వ్యాఖ్యలపై అన్నామలై తీవ్రంగా స్పందించారు.'ఒక రాజ్యసభ సీటు కోసం కమల్ చాలా కాలంగా తన అంతరాత్మను అమ్ముకున్నారు. కరూర్ బాధితుల పరామర్శకు వెళ్లి.. తొక్కిసలాటలో ప్రభుత్వం తప్పు లేదని అంటే ఎవరైనా అంగీకరిస్తారా..? ఆయన మరీ ఇంత దిగజారాలా..? అసలు ఆయన మాటలను తమిళనాడు ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరు' అని అన్నామలై అన్నారు.

## పాక్ సైన్యం దుర్మార్గాలను బయటపెట్టిన భారత్!

న్యూఢిల్లీ,అంతర్జాతీయ వేదికల్లో పాకిస్తాన్ ఎప్పుడూ భారత్ ను ఏదో ఒకటి అంటూనే ఉంటుంది. ఎప్పుడు ఛాన్స్ దొరుకుతుందా..ఇండియా మీద బురద జల్లుదామా అని ఎదురు చూస్తూ ఉంటుంది.అన్నింటి కంటే ముఖ్యంగా కశ్మీర్ అంశాన్ని ప్రతీ అంతర్జాతీయ వేదిక మీద లేవనెత్తుతుంది. కానీ ఇలా చేసిన ప్రతీసారి అవమానాన్నే ఎదుర్కొంటుంది. తాజాగా ఈరోజు జరిగిన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలా సమావేశంలో కూడా ఇదే జరిగింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో పాకిస్తాన్ భారతదేశానికి వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తూ అనేక పచ్చి అబద్ధాలు చెప్పింది.

4లక్షల మంది మహిళలపై..

ఐక్యరాజ్య సమితిలో మహిళలు, శాంతి భద్రతలపై జరిగిన చర్చల్లో పాక్ మరోసారి కశ్మీర్ అంశాన్ని లేవనెత్తింది. పాక్ అధికారిణి సౌమా సలీమ్ మాట్లాడుతూ..కశ్మీరీ మహిళలు దశాబ్దాలుగా లైంగిక గురైయ్యారంటూ ఆరోపణ చేశారు. దీనికి భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ చాలా గట్టిగా సమాధానం చెప్పారు. తమను ఒకమాట అనే ముందు తమ సొంత దేశం ఏం చేసిందో గుర్తుంచుకుంటే మంచిదని అన్నారు. తమ దేశంలో మహిళలు, శాంతి భద్రతలకు సంబంధించిన మార్గదర్శకాలు సరిగ్గానే ఉన్నాయని చెప్పారు. దురదృష్టవశాత్తు.. ప్రతి సంవత్సరం మన దేశానికి వ్యతిరేకంగా, ముఖ్యంగా భారతదేశంలో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్ గురించి తప్పుదారి పట్టించే ప్రసంగాలను వినవలసి వస్తుందని చెప్పారు.కానీ పాకిస్తాన్ మాత్రం సొంత



దేశంపైనే బాంబులు వేస్తూ మారణహోమానికి పాల్పడుతుందని ఆరోపించారు. మహిళలను టార్చర్ చేయడంలో పాకిస్తాన్ కు దారుణమైన రికార్డులున్నాయని హరీష్ అన్నారు. 1971లో నిర్వహించిన ఆపరేషన్ సెర్చ్ లైట్ లో పాక్ సైన్యం 4లక్షల మంది మహిళలపై సామూహిక అత్యాచారానికి అనుమతించింది. అప్పట్లో తూర్పు పాకిస్తాన్ లో బెంగాలీలను అణిచేందుకు ఈ ఆపరేషన్ ను చేశారు. లక్షల మంది మహిళలను నిర్బంధించి, దారుణంగా హింసించారు. ఈ పరిణామాలు భారత్, పాక్ యుద్ధానికి కూడా దారి తీశాయి. భారత సైన్యం పాక్‌ను ఓడించడంతో బంగ్లాదేశ్ అవతరించింది అంటూ పర్వతనేని హరీష్ పాకిస్తాన్ కు టిట్ ఫర్ టాట్ ఇచ్చారు.

## తెలంగాణలో భూముల ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయా?



హైదరాబాద్, దేశంలో కొన్ని నెలలుగా బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. దీంతో పేదల సంగతి అటుంచితే ఇప్పుడు మధ్య తరగతి ప్రజలకు కూడా అందుబాటులో లేకుండా పోయింది. బంగారం ఇప్పుడు ధనవంతులకు మాత్రమే అన్నట్లు పరిస్థితి మారింది. ఇక భూముల ధరలు కూడా ఇలాగే మారుతున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత, జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత భూముల ధరలు భారీగా పెరిగాయి. గత ప్రభుత్వం కూడా భూముల విలువను పెంచింది. దీంతో బంగారం లాగానే భూములు పేదలకు దూరమవుతున్నాయి. ప్రస్తుతం మధ్య తరగతికి అందుబాటులోనే ఉన్నాయి. కానీ తాజా పరిస్థితి చూస్తే మధ్య తరగతికి కూడా భూమి కొనే శక్తి లేకుండా పోయే ప్రమాదం కనిపిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఆదాయం కోసం తీసుకునే నిర్ణయంతో మధ్య తరగతికి భారంగా మారనుంది.తెలంగాణ రాష్ట్రం ఆస్తుల మార్కెట్ రేట్లను సమకాలీన విలువలకు సరిపరచడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) వెలుపల, రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) సరిహద్దుల్లోపల, భూమి విలువలు సగటున 30% నుంచి 50% వరకు ఎగబాకనున్నాయి. ఫ్లాట్లు, అపార్ట్‌మెంట్ల విషయంలో ఈ పెరుగుదల 50% దాటవచ్చు, కొన్ని ప్రదేశాల్లో 100% నుంచి 400% వరకు కూడా చేరుకోవచ్చు. ఈ మార్పులు ఏప్రిల్ 1, 2026 నుంచి అమలులోకి వచ్చే అవకాశం ఉంది. దీని ద్వారా స్టాంప్, రిజిస్ట్రేషన్ విభాగం అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదనలు ముఖ్యమంత్రి కార్యాలయానికి చేరి, ఆమోదం కోసం వేచి ఉన్నాయి.

ఆదాయం పెంచుకోవడానికే..

రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడమే ఈ సవరణకు ముఖ్య కారణం. గత ఏడాది రిజిస్ట్రేషన్ ఆదాయం లక్ష్యాన్ని చేరుకోలేదు, కాబట్టి ఈ మార్పులతో రూ.10 వేల కోట్లకు పైగా అదనపు నిధులు సమకూరవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో, భూమి సముపార్జన ధరలు, బ్యాంకు అంచనాలు, బహిరంగ వేలాల ఆధారంగా విలువలను నిర్ణయించాలని సూచించారు. ఇది రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించడమే కాకుండా, పారదర్శకతను పెంచుతుంది, దీని వల్ల దేశీయ, విదేశీ పెట్టుబడులు పెరగవచ్చు

రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం..

భూముల ధరల పెంపు సామాన్యులకు భారమవుతాయి, ముఖ్యంగా గాచిబౌలి, కొండాపూర్, మహేశ్వరం వంటి ప్రాంతాల్లో భూమి కొనుగోలు ఖరీదైనదవుతుంది. అయితే, ఇది మార్కెట్‌ను స్థిరపరుస్తుంది, తప్పుడు లావాదేవీలను అరికడుతుంది. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పూర్తికి సంబంధించి భూమి విలువలు మరింత పెరిగే అవకాశం ఉంది. ఇది పట్టణాభివృద్ధికి దోహదపడుతుంది. పెట్టుబడిదారులు ముందుగానే చర్యలు తీసుకుంటే లాభాలు పొందవచ్చు. కానీ చిన్న రైతులు, మధ్యతరగతి కుటుంబాలు ఒత్తిడిని ఎదుర్కోవచ్చు.గతంలో ఎన్నికలు, ఆర్థిక మందగమనం వల్ల ఆలస్యమైన ఈ ప్రక్రియ, ఇప్పుడు ఆర్థిక పునరుద్ధరణకు ఉపయోగపడుతుంది. అయితే, అధిక పెరుగుదల వల్ల రియల్ ఎస్టేట్ మందగించకుండా చూడాలి, దీని కోసం ప్రభుత్వం లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌లలో డిస్కౌంట్లు ఇవ్వవచ్చు.

### డాలస్‌లో దుమ్మురేపిన టీపాడ్ బతుకమ్మ, దసరా మెగా ఈవెంట్

హైదరాబాద్ : ఏటా వేలాది మందితో బతుకమ్మ పండుగను నిర్వహిస్తూ విదేశాల్లో ఉన్న తెలుగువారిని మైమరిపింపజేస్తున్న తెలంగాణ పీపుల్స్ అసోసియేషన ఆఫ్ డాలస్ (టీపాడ్) ఈసారి వేడుకను మరింత మెమొరబుల్‌గా నిర్వహించింది. డే ట్రైమ్‌లో స్థానిక కళాకారులు, స్టూడెంట్స్ తమ ప్రదర్శనలతో అదరగొట్టగా సాయంత్రం బతుకమ్మ, దసరా సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు.

## ఇకపై కఠిన చర్యలు.. సీపీ సజ్జనార్ వార్నింగ్



హైదరాబాద్: కొందరు డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లలో వీడియోలు చూస్తుంటారు. మరికొందరు ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని అదేపనిగా మాట్లాడుతూ ఇతర వాహనాల ను పట్టించుకోరు. ఇలాంటి వారికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ వార్నింగ్ ఇచ్చారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో వీడియోలు చూడటం, ఇయర్‌ఫోన్స్ వినియోగించడం వంటి చర్యలు ప్రమాదకరమైనవే కాకుండా శిక్షార్హమైనవని, ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆటో రిక్షా, క్యాబ్, బైక్ టాక్సీలను నడుపుతున్న డ్రైవర్లు ఇలా చేస్తూ తరచుగా కనిపిస్తున్నారని చెప్పారు. వాహనాన్ని నడుపుతున్న సమయంలో ఫోన్ వాడటం వల్ల వారి దృష్టి రోడ్డుపై ఉండదని, ఇది ప్రాణాంతక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి నిర్లక్ష్య చర్యలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. డ్రైవర్, ప్రయాణికులు, రోడ్డుపై ప్రయాణించే వారి భద్రత అత్యంత ముఖ్యమైనదని పేర్కొన్నారు. ఏ పరధ్యానం కూడా ప్రాణానికి విలువైనపెద్దది కాదని, ప్రతి ఒక్కరూ రోడ్డుపై భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్షణిక అవసరాల కోసం ప్రాణాలు పోగొట్టుకోవద్దని ఎక్స్ వేదికగా సూచించారు.

## ఎన్నిక లోపే అభివృద్ధి పనులు పూర్తి

హైదరాబాద్,ఎన్నికలతో సంబంధం లేకుండా నెల రోజుల్లోనే జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. జూబ్లీహిల్స్ లోని షేక్ పేట తేజా కాలనీలో సీసీ రోడ్డు, డ్రైయిన్స్ పనులకు శంకుస్థాపన చేశారు మంత్రి వివేక్ వెంకటస్వామి . ఇచ్చిన మాట ప్రకారం పనులు ప్రారంభించడంతో మంత్రితో కేక్ కట్ చేయించారు స్థానికులు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. నెల రోజుల ముందు సీసీ రోడ్డులు లేవని స్థానికులు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం పనులు సాంక్షన్ చేయించా. ఇక్కడ ప్రజల కోసం రూ. 40 లక్షలతో మొదలు పెట్టాం. ఎన్నికలతో సంబంధం లేకుండా నెలలో పనులు పూర్తి చేస్తాం. గతంలో బీఆర్ఎస్ ఓట్లు వేసుకొని గాలికి వదిలేసింది. 10 ఏళ్ళలో బీఆర్ఎస్ ఎలాంటి పనులు చేయలేదు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల నుంచి మంచి ఫీడ్ బ్యాక్ ఉంది.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నారు. ప్రజలు అందరు పనులు చేయిస్తున్నామని సంతోషంగా ఉన్నారు. ఇంకా మూడేళ్లు మేమే అధికారంలో ఉంటాం. ముందు ఉండి అన్ని అభివృద్ధి పనులు చేయిస్తాం అని అన్నారు. మరో వైపు జూబ్లీహిల్స్ బైపోల్ కు షెడ్యూల్ ప్రకటించింది ఈసీ. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా.. 14న కౌంటింగ్ జరగనుంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత పోటీపడుతుండగా.. కాంగ్రెస్,బీజేపీ ఇంకా అభ్యర్థులన్ను ÷నైల్ చేయలేదు.

## ఏ పార్టీకి అడ్వాంటేజ్ !?

హైదరాబాద్,జూబ్లిహిల్స్ ఉపఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో మలుపులకు కారణం కాబోతోంది. అందుకే ఆస్థానంలో జరిగే ఉపఎన్నికపై అందరి దృష్టి పడింది. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవడానికి బీఆర్ఎస్, అధికార పార్టీగా గెలవాల్సిన అవశ్యకతను కాంగ్రెస్, పుంజుకుంటున్నామని నిరూపించడానికి బీజేపీకి ఈ ఉపఎన్నిక చాలా కీలకంగా మారింది. ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. అయితే జూబ్లిహిల్స్‌లో పరిస్థితి ఎలా ఉందన్నది ఎవరికీ అంతుబట్టడం లేదు. పూర్తిగా నగర నియోజకవర్గం కావడం.. బస్తీల ఓటర్లు ఎక్కువగా ఉండటం, మైనార్టీలు ఫలితాలు తేల్చే స్థాయిలో ఉండటంతో సమీకరణాలే కీలకంగా మారనున్నాయని అంచనా వేస్తున్నారు.

బీఆర్ఎస్ – ఏదీ కలసి రావడం లేదు !

జూబ్లిహిల్స్ భారత రాష్ట్ర సమితి సిట్టింగ్ సీటు. మాగంటి గోపీనాథ్ మూడోసారి ఆ నియోజకవర్గం నుంచి గెలిచారు. ఓ సారి టీడీపీ నుంచి రెండు సార్లు బీఆర్ఎస్ నుంచి గెలిచారు. మొదటి సారి టీడీపీ గెల్చినప్పుడు రెండో స్థానంలో మజ్లిస్ ఉంది. కాంగ్రెస్ మూడో స్థానంలో బీఆర్ఎస్ నాలుగో స్థానంలో ఉన్నాయి. వాస్తంగా బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ అక్కడ అంతే. కొత్త ఏర్పడిన ఏర్పడిన కొత్తలో ఉన్న సెంటిమెంట్ ప్రకారం బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ 18వేలు. ఆ తర్వాత రెండు ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ పోటీ చేయలేదు. బీఆర్ఎస్‌కు పరోక్షంగా మద్దతు ఇచ్చింది. మాగంటి గోపీనాథ్ రెండు సార్లు విజయంలో మజ్లిస్ కీలకం. ఇప్పుడు మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీకి సపోర్టుగా లేదు. పలువురు నేతలు మాగంటి గోపీనాథ్ జీవించి ఉన్నప్పుడే ఆయనతో విబేధించి పార్టీ నుంచి వెళ్లిపోయారు. కాంగ్రెస్ నుంచి వచ్చిన విష్ణువర్ధన్ రెడ్డి వల్ల ఎంత ఉపయోగమో బీఆర్ఎస్‌కే అర్థం కావడం లేదు. కనీసం సానుభూతి అయినా గట్టెక్కిస్తుందన్న ఆశతో.. మాగంటి సునీతకే టిక్కెట్ ఖరారు చేశారు.

కాంగ్రెస్ పార్టీకి మజ్లిసే బలం

కాంగ్రెస్ పార్టీ అధికార హోదాలో ఉంది. గత ఎన్నికల్లో అజహర్‌కు చివరి క్షణంలో టిక్కెట్ ఖరారు చేశారు. అయినప్పటికీ ఆయన రెండో స్థానంలో నిలిచారు. పదహారు వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. మజ్లిస్ అభ్యర్థి బరిలో లేరు. పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీకి సహకరించారు. అజహర్ కోసం కొంత క్రాస్ ఓటింగ్ జరిగినా అది గెలుపు ఇవ్వలేదు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి అడ్వాంటేజ్ గా మజ్లిస్ పార్టీనే నిలుస్తోంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి సహకరించడం మజ్లిస్ నైజం. ఓట్లు చీల్చడానికి అయినా.. ఓట్లు వేయించడానికి అయినా.. మజ్లిస్ బాగా ఉపయోగపడుతుంది. స్థానికంగా బస్తీల్లో పట్టు ఉన్న నవీన్ యాదవ్ ను అభ్యర్థిగా నిలబెట్టాలని అనుకుంటున్నారు. అందుకే.. కాంగ్రెస్ పార్టీ ఎక్కువ నమ్మకంతో ఉంది. పార్టీలో అంతర్గత సమస్యలు పెద్దగా ప్రభావం చూపవని అనుకుంటున్నారు.

బీజేపీ పెద్దగా ప్రయత్నించడం లేదు !

గతంలో ఉపఎన్నికలు అంటే.. బీజేపీ హడావుడి ఎక్కువగా ఉండేది. దుబ్బాక అయినా.. హుజూబారాబాద్ అయినా.. మునుగోడు అయినా ఉపఎన్నికల్లో బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా సాగేది. కానీ ఇప్పుడు బీజేపీ ఉపఎన్నికనపై పెద్దగా దృష్టి పెట్టలేదు. సాధారణంగా ఉపఎన్నిక వస్తే చాలా పెద్ద కసరత్తు ఆ పార్టీ చేస్తుంది. ఈ సారి మాత్రం చేయడం లేదు. అభ్యర్థిని నిలబెడుతుంది. ఆ పార్టీకి స్థిరమైన ఓటు బ్యాంక్ ఉంది. అది ఏ పార్టీకి మారదు. అందుకే బలంగా ఓట్లను చీలుస్తుంది కానీ.. గెలుపు రేసులో ఉండకపోవచ్చని భావిస్తున్నారు.మొత్తంగా జూబ్లిహిల్స్ లో పోటీ .. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యనే సాగనుంది. మజ్లిస్ మద్దతు, అధికార పార్టీ అడ్వాంటేజ్ , రేవంత్ వ్యూహాలు కాంగ్రెస్ పార్టీకి స్వల్ప అడ్వాంటేజ్ చూపిస్తున్నాయని అనుకోవచ్చు.

## కొత్త నేతలకు గడ్డుకాలమేనా?

హైదరాబాద్,ఎదుగుదల లేదా..? ఎదగనివ్వట్లేదా..? తెలంగాణ బీజేపీలో కొత్త నేతలకు గడ్డుకాలమేనా..? పదవులు, పోస్టుల్లోనూ అన్యాయం జరుగుతుందని కొత్త నేతలు ఆవేదన చెందుతున్నారా..? కొత్త నేతలు పాత నేతలు అవ్వాలంటే ఎంత కాలం పడుతుంది..? నిత్యం అలక, ఆవేదన, అసంతృప్తి, అసహనం, ఆత్మాభిమానం, ఆధిపత్యం అనేవి తెర మీదకొచ్చి రచ్చచేస్తున్నాయి అందుకేనా.? పార్టీలో రగులుతున్న కొత్త పాత మంటలు చల్లారేదెప్పుడు?

తెలంగాణ బీజేపీలో పాత, కొత్త నేతల మధ్య వార్

తెలంగాణ బీజేపీలో పాత, కొత్త నేతల మధ్య వార్ వన్ సైడ్ అన్నట్టుగా పంచాయితీ రగులుతూనే ఉందట. పార్టీలో ఎదుగుదల కోసం కొత్త నేతలు పడుతున్న తంటాలు అన్ని ఇన్ని కాదనే చర్చ నేతల్లో నడుస్తోందట. నేతల మధ్య నడుస్తున్న అంతర్గత కుమ్ములాటలతో కొత్త నేతలంతా అసహనంతో, ఆత్మాభిమానాలు చంపుకుంటున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంతకు ఆ పార్టీలో అంతలా ఆత్మభిమానాలు చంపుకోవాల్సిన అవసరం నేతలకు ఎందుకొస్తుంది? అంతలా అసంతృప్తి, అసహనంతో బాధపడాల్సిన అవసరం ఏంటనేది చర్చనీయంశంగా మారింది. అంతేకాదు ఆపరేషన్స్, ఫైల్స్ దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుంటే, తెలంగాణ బీజేపీలో మాత్రం నేతల మధ్య ఆపరేషన్స్, ఫైల్స్ రచ్చ రేపుతున్నాయనే చర్చ ఆ పార్టీ శ్రేణుల్లో జోరుగా సాగుతోంది.

ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని ఎదగనివ్వడంలేదని విమర్శలు

తెలంగాణ బీజేపీలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని పాత నేతలంతా ఎదగనివ్వడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇతర పార్టీల నుంచి వచ్చిన కొత్త నేతలు చాలా మంది ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తుండటం ఇప్పుడు ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. పార్టీలో చేరి ఏళ్లు గడుస్తున్నా, ఎలాంటి పదవులు, ఎలాంటి ప్రయారిటీ దక్కలేదనే ఆవేదన వ్యక్తంచేస్తున్నారట. నేతలే కాదు నేతలను నమ్ముకుని వచ్చిన వారుతమ నేతలకే పార్టీలో విలువ లేదు..

# యుద్ధభూమిలో అంతరిస్తున్న మతం



సెంట్రల్ డెస్క్:ఒకప్పుడు ప్రపంచంపై క్రైస్తవాన్ని బలవంతంగా రుద్దిన ఇంగ్లాండ్‌లో ప్రస్తుతం అక్కడ తగ్గుముఖం పడుతూ ఉంది. క్రైస్తవాన్ని పాటించే జనాభా శాతం అక్కడ వేగంగా మారిపోతూ ఉంది. ఒకప్పుడు అది పూర్తి క్రైస్తవ దేశం. ఇటీవలి కాలం దాకా అక్కడ అరవై శాతం క్రైస్తవులు ఉండేవారు. ఆ శాతం కిందికి పడిపోయి, ప్రస్తుతం అక్కడ నలభైఆరు శాతం మాత్రమే ఉన్నారు. ఏ మతాన్నీ పాటించని వారి సంఖ్య ఇంగ్లాండ్‌లో గణనీయంగా పెరుగుతూ వుంది. ఇటీవలి కాలంలో 25.2 శాతం ఉన్న మానవవాదుల శాతం 37.2కు పెరిగింది. మరో పదేళ్లలో ఈ శాతం ఇంకా పెరిగే అవకాశాలు న్నాయని పరిశీలకులు అంటున్నారు. అదే నిజమైతే, ఇంగ్లాండ్‌లో క్రైస్తవులు మైనారిటీలో పడిపోయే అవకాశం ఉంది. ఇలా చెప్పుకోవాలంటే మరో తాజా ఉదాహరణ ఉంది. క్రీస్తు జన్మ స్థలంలోనే క్రైస్తవం తగ్గుముఖం పడుతూ ఉంది.ంండు వేల సంవత్సరాల క్రితం బెత్లెహామ్‌లో ఏసుక్రీస్తు జన్మించాడనీ, అక్కడి నుంచే ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవం వ్యాపించిందనీ ఒక అభిప్రాయం ఉంది. అది కూడా చాలా బలంగా ఉంది.అయితే ఆ బెత్లెహామ్ ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో కాకుండా పాలస్తీనా ఆక్రమించిన ప్రాంతంలో ఉంది. అక్కడి ప్రధానమైన చర్చిల తాళాలు రెండు ముస్లిం కుటుంబాల దగ్గర ఉంటాయి. ఉదయం వచ్చి తెరవడం, మళ్లీ రాత్రికి వచ్చి మూయడం వారే చేస్తారు. ఆ మధ్య కాలంలో అక్కడి ఆరు క్రైస్తవ వర్గాలు వంతుల వారీగా తమ ఆధ్యాత్మిక సేవల్ని కొనసాగించుకుంటూ ఉంటాయి. ఇది ఇలా ఉంటే, అక్కడ మరో విచిత్రం కూడా జరుగుతూ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు బెత్లెహామ్‌కు వచ్చి, ఏసు జన్మస్థలాన్ని దర్శించుకుని వెళ్లొచ్చు. వారికి వీసాలు సులభంగా దొరుకుతాయి కూడా! కానీ, స్థానికంగా ఉన్న క్రైస్తవులకే అక్కడి ప్రధాన చర్చిలలోకి అనుమతి లేదు. అది పాలస్తీనా ఆక్రమిత ప్రాంతం కాబట్టి, అక్కడ ఆ విషయంలో రాజకీయ కారణాలు పని చేస్తూ ఉండొచ్చు. ఏసు నడయాడిన ప్రాంతం ఇజ్రాయెల్ పాలస్తీనా వివాదాల్లో, యుద్ధంలో నలుగుతూ ఉంది. ఇది జగద్విదితం!బెత్లెహామ్‌లోని ఏసుక్రీస్తు జన్మస్థలమని భావిస్తున్న నేటివిటీ చర్చ్, జెరూసలేంలో ఏసును శిలువ వేశారని భావిస్తున్న చోట ఉన్న హోలీ సెపల్చర్ చర్చి ఈ రెండూ క్రైస్తవుల ప్రధాన చర్చీలు, ఈ రెండు చర్చ్‌ల తాళాలే అక్కడి రెండు ముస్లిం కుటుంబాల ఆధీనంలో ఉన్నాయి. ఈ రెండు చర్చ్‌ల మధ్య ఉన్న 'స్టార్ స్ట్రీట్స్' (వీధు)లన్నీ వేల ఏళ్ల క్రితం ఏర్పాటు చేసినవి. కాబట్టి, ఇప్పుడు అవి మరీ ఇరుకుగా, అసౌకర్యంగా అయిపోయాయి. అమితమైన భక్తిశ్రద్ధలున్న వారు తప్ప, మామూలు వారు ఆ వీధుల్లో తిరగాలంటే ఇబ్బందిపడతారు. ఒక రకంగా ఇష్టపడరు. ఇవీ అక్కడి పరిస్థితులు. అయితే ఇప్పుడక్కడ క్రైస్తవానికి తీవ్రమైన విఘాతం కలిగింది. ఇజ్రాయెల్ ఏర్పడినప్పుడు అక్కడ క్రైస్తవుల జనాభా ఎనభై శాతంగా నమోదయింది. ఇప్పుడు అది పన్నెండు శాతానికి పడిపోయింది. ఏసు జన్మించాడని భావిస్తున్న చోటే క్రైస్తవం అంతరించిపోవడం ప్రపంచం ప్రత్యక్షంగా చూస్తూ ఉంది. అందుకు కారణాలు చాలా ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి కొన్ని ఇలా ఉన్నాయని పరిశీలకులు చెపుతున్నారు.1. ప్రపంచ వ్యాప్తంగా మతాల పట్ల ప్రజల్లో ఏర్పడిన విముఖత. 2. మతం నేపథ్యంలో వచ్చే పండగలంటే ఆసక్తి లేకపోవడం ఒకవేళ జరుపుకుంటున్నా, ఏదో ఒక ఫార్మీలిటీగా, యథాలాపంగా జరుపుకోవడం. 3. అక్కడి యువత మెరుగైన అవకాశాల కోసం యూరోపు, మధ్యప్రాచ్యదేశాలకు, కెనడా వంటి దేశాలకు వలస వెళ్లడం జరుగతూ ఉంది. 4. ఆక్రమణ, వలస, నిత్యం తనిఖీలతో స్థానికులు విసుగెత్తి పోతున్నారు. 5. పై కారణాల ప్రభావం అక్కడి జన జీవితం మీద ఒత్తిడి పెంచుతోంది. ఫలితంగా జనాభా తగ్గిపోతూ ఉంది. 6. క్రైస్తవుల సంఖ్య తగ్గిపో వడం వల్ల, అక్కడ క్రైస్తవం గడ్డు రోజుల్ని ఎదుర్కొంటూ ఉంది.క్రిస్‌మస్ వచ్చిం దంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రతి క్రైస్తవుడూ తన ఇంటి మీద ఒక నక్షత్రాన్ని (మోడల్) ప్రత్యేకంగా అలంకరించుకుంటాడు. రంగు రంగులుగా అది వెలుగుతూ ఉండే విధంగా విద్యుత్ దీపాలు కూడా అలంకరించుకుంటాడు. కారణం ఏమంటే ఏసుక్రీస్తు జన్మించినప్పుడు ఆకాశంలో ఒక నక్షత్రం వెలిగిందీ అనే దానికి అది సంకేతం! అంతేకాదు, ఏసు తమ ఇంట్లోనే జన్మించాడని గర్వంగా ప్రకటించుకోవడానికి కూడా అది సంకేతం! ఆకాశంలో ఉండే నక్షత్రం తమ కోసం ఏసుగా జన్మించాడని కూడా క్రైస్తవుల భావన! భావనలు సరే కాని, ఏవైనా చారిత్రక ఆధారాలున్నాయా అంటే లేవు. రోమన్, ఈజిప్టు, గ్రీక్, మెసపటోమియా మొదలైన ప్రాచీన నాగరికతల్లోని జానపద మత సాహిత్యంలో అద్భుత శక్తులను ప్రదర్శించే కల్పిత పాత్రల పుట్టిన రోజు సామాన్యంగా డిసెంబర్ 25 అనే ఉంది. దాని దృష్టిలో ఉంచుకుని, అనేక చర్చోప చర్చలు, తర్జనభర్జనల అనంతరం క్రీస్తు జీసస్ పుట్టిన రోజును కూడా డిసెంబర్ 25 నే నిర్ణయించారు. అదే క్రిస్టమస్ అయ్యింది.సాధారణ శకానికి ముందు పుట్టిన అరిస్టాటిల్, ప్లేటో వంటి వారి వివరాలు చరిత్రకు అందుతుండగా, దేవుడి కుమారుడు, పాపుల రక్షకుడు అని భావించే ఏసుక్రీస్తు వివరాలు లభించకపోవడం విచిత్రంగా ఉంది. ఇక ఏసు చారిత్రక వ్యక్తి అని ప్రపంచానికి పరిచయం చేసిన వాడు జోసెఫస్ అని చెపుతున్నారు. కాని, నిజంగానే ఆయన ఏసును చారిత్రక వ్యక్తి అని అన్నాడా? అనుమానమే! ఎందుకంటే అందుకు ఆధారాలే లేవు. మాత్రమే గాక, ఇంకా చాలా మంది ఏసును చారిత్రక వ్యక్తి అని అన్నారని కొందరు బుకాయిస్తుంటారు. బుకాయింపు అని అన్నది ఎందుకంటే వారెవరూ తగిన ఆధారాలు చూపలేదు. పైగా వీరెవరూ ఏసుకు సమకాలీనులు కాదు. తర్వాత కాలంలో జీవించిన వారు. చాలా మందికి తెలియని విషయమేమంటే సాధారణ శకం 354 (సిఇ) దాకా 'క్రిస్టమస్' ఉనికిలో లేదు. అలాగే సాధారణ శకం 786 దాకా ప్రపంచ దేశాలలో ఒక్కడ క్రీస్తు పూర్వం/ క్రీస్తు శకం అనే సంక్షిప్త రూపాలు వాడుకలో లేవు. (వీటిని మనం ఇప్పుడు బిసిఇ/ సిఇ గా వాడుతున్నాం) అమెరికాలోని కొన్ని క్రైస్తవ శాఖల్లో క్రిస్టమస్ జరుపుకోవడంపై సా.శ. 1836 కు ముందు నిషేధం ఉండేది. క్రిస్టమస్ జరుపుకోవడాన్ని తప్పుపట్టే క్రైస్తవ మత శాఖలు ఇప్పటికీ అక్కడక్కడా ఉన్నాయి. ఇలాంటి విషయాల గురించి ఎవరూ పెద్దగా మాట్లాడరు. క్రైస్తవులు కాని ఇతర మతస్థులు కూడా వేలం వెర్రిగా క్రిస్టమస్ జరుపుకుంటూ ఉంటారు. అయితే అది ఒక 'గెట్ టు గెదర్'గా సరదాగా గడపడం కోసం వినియోగిస్తారు. వారి పవిత్ర మత గ్రంథాల్లోని ఇలాంటి విషయాల్ని జీర్ణించుకుని కొందరు క్రైస్తవ బ్రిటీష్ రచయితలు భారత దేశం మొగలుల పాలనలో ఉన్నప్పుడు నిరాధారమైన విషయాల్ని గ్రంథస్థం చేశారు. మొగలు చక్రవర్తులకు ఒక్కొక్కరికి వెయ్యి, పదిహేను వందల మంది భార్యలుంటారని, వారికి స్వేచ్ఛ ఉండదని, వారు భవనాల్లోనే మగ్గిపోతుంటారని, వ్యక్తిత్వం ఉన్న మనుషులుగా కాకుండా, స్త్రీలని కేవలం భోగ వస్తువులుగా చూశారని రాశారు. మొగలు రాజులు మద్యానికి, జూదానికి, స్త్రీలోలత్వానికీ బానిసలని రాశారు. నిజాయితీగా నిజాల్ని నమోదు చేసిన ఆనాటి చరిత్రకారులు, ఆధునిక చరిత్ర పరిశోధకులు తేల్చిన విషయాలు వేరే విధంగా ఉన్నాయి. మొగల్ మహిళలు ఎవరూ అనైతిక చర్యలకు పాలు పడలేదని, చాలా మంది స్త్రీలు విద్యావంతులని, కొందరు రచయిత్రులు కూడా అయ్యారని తేల్చిచెప్పారు. అంతేకాదు, అనుభవజ్ఞులైన మహిళలు పరిపాలనా వ్యవహారాలలో చక్రవర్తులకు సలహాలిచ్చేవారని, కొందరు అంతర్జాతీయ స్థాయిల్లో వ్యాపారాలు సాగించారనీ పూర్తి ఆధారాలతో రుజువు చేశారు. ఓర్వలేని తనంతోనూ, ఎదుటి వారిని తక్కువ చేసి చూపాలని ప్రయత్నించే వారి రాతల్ని, ప్రచారాల్ని మనం పట్టించుకోకూడదు. నిదానంగా నిజాల్ని తవ్వి బయటికి తీసుకోవాలి!

# ప్రాణాలు తీస్తున్న మాయదారి మందులు

న్యూఢిల్లీ,ప్రాణం పోయవలసిన ఔషధాలే ప్రాణాలను బలిగొంటున్న వైచిత్రి! కల్తీ మందులు విచ్చలవిడిగా బహిరంగ మార్కెట్‌లో లభ్యం కావడమే కాదు, వైద్యులు ఇష్టారీతిన వాటిని సూచించడం ప్రాణం పోయవలసిన ఔషధాలే ప్రాణాలను బలిగొంటున్న వైచిత్రి! కల్తీ మందులు విచ్చలవిడిగా బహిరంగ మార్కెట్‌లో లభ్యం కావడమే కాదు, వైద్యులు ఇష్టారీతిన వాటిని సూచించడం లేదా ఔషధ దుకాణాల్లోని అమ్మకందారులే డాక్టర్లుగా అవతారమెత్తి, పేదప్రజలకు ఔషధాలను సూచిస్తూ వారి ప్రాణాలతో ఆటలాడుకోవడం వంటి సంఘటనలు అత్యధిక జనాభాగల ఆసియా దేశాల్లో ఎక్కువగా చోటు చేసుకుంటూ ఉంటాయి. ప్రస్తుతం నడుస్తున్నది వర్షాకాలం కావడంతో దగ్గు, జలుబు, జ్వరం వంటివి సర్వసాధారణం. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే చిన్నారులు ఇలాంటి వాటికి త్వరగా లోనవుతారన్నదీ అంతే నిజం. అంతమాత్రాన, దగ్గు వస్తే వాడే ఓ సిరప్ ప్రాణాంతకమవుతుందని ఎవరైనా కలగంటారా? మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఓ దగ్గు మందును వాడిన 14 మంది చిన్నారులు గంటల వ్యవధిలో దారుణమైన దుష్పరిణామాలకు లోనై మరణించడం విభ్రాంతి గొలుపుతోంది. సబ్‌స్క్రిప్షన్ క్రీడా టీమ్ మర్చండైజ్ క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లు వ్యాపార వార్తలు క్రీడా పరికరాలు టెక్ ట్రెండ్స్ రాజకీయ పార్టీ సభ్యత్వం తమిళనాడులో తయారైన సదరు దగ్గుమందులో డైఇథిలిన్ గ్లైకాల్ అనే విషపూరిత రసాయనం 48 శాతానికి పైగానే ఉందట. సాధారణంగా 0.1 శాతానికి మించకూడని ఈ రసాయనం 480 రెట్లు ఎక్కువగా ఉందంటే, ఔషధ తయారీలోనూ, ఆ మందు విక్రయానికి అనుమతి మంజూరు చేయడంలోనూ ఎంతటి నిర్లక్ష్యం చోటు చేసుకుందో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర నాడీవ్యవస్థను దెబ్బతీసి, మూత్రపిండాలపై ప్రభావం చూపి, మనిషి మరణానికి కారణమయ్యే ఇంతటి విషపూరిత రసాయనాన్ని అంత ఎక్కువ మోతాదులో ఎలా వాడారన్న దానిపై నిగ్గు తేలాల్సి ఉంది. మన దేశంలో కల్తీ మందులు తయారవుతున్నాయనేది ఇప్పుడే వెలుగు చూసిన వాస్తవం కాదు. గతంలోనూ ఇలాంటి సంఘటనలు చేటు చేసుకున్న సందర్భాలు లేకపోలేదు. ఐదేళ్ల క్రితం ఉధంపూర్‌లో జరిగిన కల్తీ మందుల వినియోగం సంఘటనలో 12మంది చిన్నారులు కన్నుమూశారు. మూడేళ్ల క్రితం 2023లో మన దేశంనుంచి గాంబియాకు ఎగుమతైన ఓ దగ్గుమందును వాడిన 66 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉదంతం అనంతరం భారత్ నుంచి ఎగుమతయ్యే దగ్గుమందులపై అప్రమత్తంగా ఉండాలంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ దేశదేశాలనూ హెచ్చరించింది. కోవిడ్ సమయంలో వంద కోట్ల వ్యాక్సీన్ డోసులను ఎగుమతి చేసి, వేనోళ్ల ప్రశంసలందుకున్న మన దేశం పరువు ప్రతిష్ఠలు ఈ సంఘటనతో తుడిచిపెట్టుకుపోయాయి. ప్రపంచానికి ఫార్మా రాజధానిగా పేరొందిన భారతదేశం వైపు అనేక దేశాలు అనుమానపు దృక్కులు సారించాయి. అయినప్పటికీ మనం గుణపాఠం నేర్వలేదనడానికి తాజా సంఘటనే ఉదాహరణ. అనర్థం జరిగాక మేలుకోవడం, హడావిడి చేయడం మన ప్రభుత్వ



యంత్రాంగాలకు పరిపాటి. మరిన్ని కనుగొనండి క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లు సినిమా ప్రీమియర్ టిక్కెట్లు టెక్ ట్రెండ్స్ ఆధ్యాత్మిక పుస్తకాలు క్రీడా పరికరాలు ఆధ్యాత్మిక కంటెంట్ బ్రేకింగ్ న్యూస్ ఆధ్యాత్మిక పర్యటనలు జాబ్ నోటిఫికేషన్స్ వార్తల సబ్‌స్క్రిప్షన్ తాజా సంఘటన వెలుగు చూడగానే కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ రంగంలోకి దిగి, చాలా సందర్భాల్లో దగ్గు దానంతట అదే తగ్గిపోతుంది కాబట్టి రెండేళ్ల లోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు సూచించకూడదంటూ ఆదేశాలు జారీ చేసింది. మరి, అదే నిజమైతే, ఇంతకుముందే ఇలా హెచ్చరించి ఉండవచ్చుకదా అన్న ప్రశ్నకు సమాధానం దొరకదు. చిన్నారుల మరణాలకు కారణమైన దగ్గుమందును సూచించిన వైద్యుడిని అరెస్ట్ చేసిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం జరిగిన సంఘటనపై దర్యాప్తునకు ఆదేశించింది. పలు రాష్ట్రాలు సదరు దగ్గుమందును నిషేధించాయి. తమిళనాడు ప్రభుత్వం ఆ మందును తయారీ చేసిన కంపెనీ లైసెన్స్ రద్దుకు ఆదేశాలు జారీ చేసింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఇవన్నీ కంటితుడుపు చర్యలే. ఔషధ దుకాణాలు, ఫార్మా కంపెనీలలో తరచూ తనిఖీలు చేపట్టి, నకిలీ, నాసిరకం మందుల తయారీదారుల భరతం పట్టవలసిన ఔషధ నియంత్రణ సంస్థలు సిబ్బంది లేమితో కునారిల్లుతున్నాయనేది చేదు నిజం. ఖాళీలను భర్తీ చేయకపోవడంతో అరకొర సిబ్బందితో ఈ సంస్థలు తమ విధ్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి. ఒకవైపు ఆస్పత్రులలో సౌకర్యాల లేమి, మరొకవైపు కల్తీ మందుల విజృంభణ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. తాజా సంఘటనలో ఇంతటి విషపూరితమైన దగ్గుమందును తయారుచేసినవారిని, దాన్ని మార్కెట్‌లో విక్రయించేందుకు అనుమతులు ఇచ్చిన అధికారులను అరెస్టు చేసి, జైలుకు పంపాలి. ఈ సంఘటనను ఒక గుణపాఠంగా తీసుకుని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలూ ఔషధ నియంత్రణ శాఖలను తగిన సిబ్బందితో పరిపుష్టం చేయాలి. నకిలీ మందుల తయారీ గుట్టురట్టు చేసేందుకు, వాటి విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు దాడులను ముమ్మరం చేయాలి. కాసులకు కక్కుర్తిపడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడేవారిని ఉపేక్షించడం ఎంతమాత్రమూ క్షంతవ్యం కాదు.

## రాష్ట్రాలను మింగేస్తున్న ఉచిత పథకాలు !

హైదరాబాద్,ఉచిత పథకాలు, నగదు బదిలీలు రాష్ట్రాలను దివాళా తీయిసున్నా..తమ చేతికి ఎముక లేదన్నట్లుగా పాలకులు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో ఆటోడ్రైవర్లకుచేయూత కింద ఒక్కొక్కరికి 15వేలు జమ చేస్తున్నారు. డ్రైవర్లకు 15వేల పథకం ప్రారంభంలో ఓ మహిళా డ్రైవర్ తమ ఇంట్లో ఎన్ని ఉచిత పథకాలు అందుతున్నాయో తెలిపారు. ఒక ఇంట్లో ఉన్న వారందరకీ ఇలా నగదు అందితే రాష్ట్రం దివాళా తీయకుండా ఉంటుందా? దీనన్ని ఎలా సమర్థించుకుంటారు. జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ పథకాలను సమీక్షించాలని కోరుకోవడం లేదా? ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలు దివాళా దిశగా పయనిస్తున్నాయి. ఒకవైపు ఉచిత పథకాలు, మరోవైపు రాజకీయ నాయకుల ఖర్చులతో రాష్ట్రాలు కుదేలవుతున్నా..ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. ఉమ్మడి ఎపి విడిపోయాక కెసిఆర్, జగన్‌ల కారణంగా ఇప్పుడు దాదాపు రెండు రాష్ట్రాలు సుమారు 15 లక్షల కోట్ల అప్పుల్లో మకూరుకుపోయాయి. వీటికి వడ్డీలకు డబ్బులు కట్టలేకపోతున్నారు. నెలనెలా వేలకోట్లు వడ్డీలకే చెల్లిస్తున్నారు. డ్రైవర్లుకు 15వేలు, మహిళలందికీ ఉచిత బస్సులు, దరఖాస్తు చేసుకున్న ప్రజలందరికీ రేషన్ కార్డులు, కిలో రూపాయికి సన్న బియ్యం పథకాలు, ఆరోగ్యశ్రీలు, ఉచిత విద్యుత్, రైతుభరోసాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇక ఎంపిలు, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు, రెండు పెన్షన్లు, రకరకాల ఖర్చులు, హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల్లో నేతల పర్యటనలు.. ఇవన్నీకలసి తడిసి మోపెడు అవుతున్నాయి. దారిద్య్ర రేఖకు ఎగువన ఉన్నవారు కూడా తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా చర్యలు లేవు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా శాస్త్రీయత పాటించడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకోసం నిజమైన అర్హులు అన్నది పక్కకు పోయి నేతలు ఎంపిక చేసిన వారి పేర్లు ముందుకు వచ్చాయి. రాష్ట్రమంతటా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే రాష్ట్ర బ్జడెట్ కూడా సరిపోదు. అలాగని కొందరికి మాత్రమే ఇళ్లు కేటాయిస్తే మిగిలిన వారిలో అసంతృప్తి నెలకొంటుంది. అన్ని పథకాలనూ ఒకేసారి ప్రారంభించాలనుకుంటే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు తీసుకుంటున్నారు. చంద్రబాబు కూడా తొలినాళ్లలో ఉచిత పథకాలకు దూరంగా ఉండేవారు. కానీ అధికార యావతో ఆయన కూడా ఉచిత పథకాలనే ఆశ్రయిస్తున్నారు. అధికార మత్తులో పడ్డవారికి రాష్ట్ర బాగోగులు పట్టడం లేదు. అవినీతి విషయంలో కూడా ప్రభుత్వాలపై విమర్శలు మొదలయ్యాయి. కొంతమంది మంత్రులు అపరిమిత అధికారాలను అనుభవిస్తుండగా, ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని శాసనసభ్యులు వాపోతున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తెలంగాణలో ఇంకా నిరుద్యోగులకు ఉద్యోగాల జాతర అన్నది ఇచ్చిన హామీ మేరకు కార్య రూపం దాల్చడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్నది సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏంజరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. సమగ్రప్రణాళిక చేయకుండా కొన్ని కార్యక్రమాలను హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు వస్తున్నాయి. పథకాలను విశ్లేషించడం లేదు. కేవలం కిలో రూపాయికే సన్నబియ్యం గురించి గొప్పలు చెబుతున్నారు. వడ్డీలు తగ్గించుకునే ప్రయత్నాలు అటు చంద్రబాబు, ఇటు రేవంత్ రెడ్డిలు చేయడం లేదు. ఉచిత పథకాలను గొప్పగా చెబుతున్నారు. పెన్షన్ల పంపిణీకి నెలనెలా చంద్రబాబు హెలికాప్టర్లు వేసుకని ఊరేగుతున్నారు. తెలంగాణలో దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేర లేదు.

## తారా జువ్వలా దూసుకెళ్తున్న బంగారం ధరలు

న్యూఢిల్లీ,బంగారం ధర రోజురోజుకూ దూసుకెళ్తోంది. రోజుకో కొత్త రికార్డు సృష్టిస్తూ అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. ట్రంప్ టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులు, కేంద్రీయ బ్యాంకుల కొనుగోళ్లు కలిసి పుత్తడికి ఇన్నాళు డిమాండ్ పెంచగా.. తాజాగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ ఇంకా కొనసాగుతుండడంతో బంగారం ధరకు పట్టపగ్గాల్లేకుండా పోయింది. దీంతో అంతర్జాతీయ విపణిలో ఔన్సు ధర 4 వేల డాలర్ల దిశగా పయనిస్తోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగా పసిడి ధర సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర సోమవారానికి 3935 డాలర్లకు చేరింది. డాలర్ విలువ రూ.88.79 కావడంతో దీని ధర ఎక్కువగా ఉంది. ఈ ధరలను అనుసరించి హైదరాబాద్‌లో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420కి చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,700 పలుకుతోంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందదన్న అంచనాలు, డాలర్ ఇండెక్స్ క్షీణించడం, అమెరికా బాండ్ల రాబడి పడిపోవడం వంటివి ఇప్పటికే బంగారానికి డిమాండ్ పెంచాయి. మరోవైపు భౌగోళిక అనిశ్చిత పరిస్థితుల కారణంగా డాలర్‌కు బదులు కేంద్ర బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకుంటూ ఉండడం మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అటు కిలో వెండి ధర కూడా రూ.లక్షన్నర దాటింది. హైదరాబాద్ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. బంగారం ధర ఈ స్థాయిలో పెరుగుతుండడంతో సామాన్యులు బంగారం కొనేందుకు వెనకాడుతున్నారు. దీంతో క్రయవిక్రయాలు చాలా వరకు తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర ఆభరణాల వైపు మగువలు మొగ్గుచూపు తున్నారని చెబుతున్నారు. పసిడి ధర తాజా దూకుడుకు అమెరికా షట్‌డౌన్ ఆజ్యం పోసింది. అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి డేటా ఏదీ అందుబాటులో లేకుండా పోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన మానిటరీ పాలసీ నిర్ణయాలకు కూడా ఈ డేటానే కీలకం. ఇంకా ఎన్నాళ్లీ అనిశ్చితి కొనసాగుతుందనే దానిపై స్పష్టత లేకపోవడంతో పుత్తడికి తాజాగా మరింత డిమాండ్ పెరుగుతోంది.

## కూటమి వ్యూహం,వైసీపీ ప్రతి వ్యూహం

అమరావతి,ఏపీలో వైసీపీకి ప్రధాన ప్రచార అస్త్రం ఏంటి? సొంత మీడియా సాక్షి ఉంది కానీ వైసీపీ సానుభూతి పరులు మినహా ఇంకెవరూ సాక్షిని ఆదరించరనే ప్రచారం ఉంది. ఇక్కడ వైసీపీకి కావాల్సింది అభిమానుల జేజేలు కాదు, తటస్థుల మద్దతు. దానికోసమే వైసీపీ సోషల్ మీడియాని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలనుకుంటోంది. 2019లో వైసీపీ గెలుపులో అప్పటి ఐప్యాక్ టీమ్ కీలక పాత్ర పోషించిందని చెప్పాలి. అప్పట్లో ఐప్యాక్ అధినేతగా ఉన్న రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తో కలసి జగన్ సంబరాలు చేసుకున్నారు కూడా. 2024 నాటికి పరిస్థితి మారిపోయింది. వైసీపీ సొంత డిజిటల్ టీమ్ ని తయారు చేసుకుంది కానీ కష్టాలు పడింది. అటు టీడీపీ మీడియాతోపాటు, సోషల్ మీడియాలో కూడా దూకుడు పెంచి ఘన విజయం సాధించింది. కానీ రోజు రోజుకీ పరిస్థితులు చాలా మారిపోయాయి. సోషల్ మీడియా ప్రచారం కంటే ఫేక్ ప్రచారానికే ఎక్కువగా పనికొస్తోంది. ఫేక్ ప్రచారంతో ఒక పార్టీపై ఇంకో పార్టీ దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. ఈ దుష్ప్రచారాన్ని కట్టడి చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. తప్పుడు ప్రచారం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోడానికి మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. ఈ ఉపసంఘం ఏర్పాటు వైసీపీకి మింగుడు పడని వ్యవహారంలా మారింది.

# బీహార్ దంగల్ : కొత్త ముఖ్యమంత్రి ఎవరంటే ?




బీహార్ దేశంలో అత్యంత కీలకమైన రాష్ట్రంగా ఉంది. హిందీ బెల్ట్ లో ఉన్న ఈ రాష్ట్రం ఉత్తరాదిన రాజకీయంగా ప్రాముఖ్యత కలిగినది అని చెప్పడంలో ఎలాంటి సందేహమూ లేదు. కాంగ్రెస్ పార్టీకి దశాబ్దాలుగా చేయూతను ఇచ్చి గాంధీ నెహ్రూ కుటుంబాలను కేంద్రంలో అధికారంలో ఉండేలా చూసిన రాష్ట్రాలలో బీహార్ అద్వితీయమైన పాత్ర పోషించింది. ఉత్తరప్రదేశ్, బీహార్ ఈ రెండు రాష్ట్రాలలో కలిపి మొత్తం 123 ఎంపీ సీట్లు ఉన్నాయి. అంటే మొత్తం లోక్ సభ సీట్లలో 28 శాతం అన్న మాట. ఈ రెండు రాష్ట్రాలను పట్టుకుంటే చాలు ఢిల్లీ పీఠం తమదే అని ప్రతీ జాతీయ పార్టీ భావిస్తుంది.

కాంగ్రెస్ కి దూరం :

ఇక రాజకీయ చరిత్ర చూస్తే కాంగ్రెస్ ఈ రెండు రాష్ట్రాలలో కోలుకోలేని దెబ్బ తిన్నది మండల్ కమండల్ ఉద్యమాల మధ్యనే. బీజేపీ రామజన్మ భూమి ఉద్యమం చేయడం ద్వారా అగ్ర వర్ణాలు ఇతర వర్గాలలో బలం సంపాదించుకుంటే మండల్ ఇష్యూతో మధ్యేవాద పార్టీలు అయిన ఎస్పీ ఆర్జేడీ బీఎస్పీ వంటివి పాగా వేశాయి. దాంతో కాంగ్రెస్ కి 1989 నుంచి ఈ రెండు రాష్ట్రాలలో ఉనికి పోరాటమే శరణ్యం అయింది. యూపీలో ఎస్పీతో కలసి సబ్ జూనియర్ పార్టీగా ఉంటోంది. బీహార్ కి వస్తే ఆర్జేడీ తో కలసి జూనియర్ పార్టనర్ గా తన ఉనికి చాటుకుంటోంది.

దేశ దశను మార్చేలా :

అయితే కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఒక విషయం స్పష్టంగా గుర్తించారు. యూపీ బీహార్ లలో కాంగ్రెస్ దశ తిరగకుండా దేశంలో కాంగ్రెస్ కి ఎప్పటికీ అధిక ఎంపీ సీట్లు రావని, అందుకే ఆయన బీహార్ అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకున్నారు. చాలా కాలం నుంచే తెర వెనక వర్క్ స్టార్ట్ చేశారు. తనకు నమ్మకమైన నాయకులను బీహార్ కి పంపించి సామాజిక రాజకీయ కోణంలో వివిధ సమీకరణలను అంచనా కట్టారు. ఓబీసీ ఉద్యమం కూడా అందులో భాగమే. అలాగే ఓటర్ అధికార యాత్రతో చాలా వర్గాలకు చేరువ అయ్యేందుకు ప్రయత్నం చేశారు. ఈసారి బీహార్ అసెంబ్లీలో కాంగ్రెస్ కూడా ముఖ్య పాత్ర పోషించాలన్నది రాహుల్ ఆలోచన. తద్వారా వచ్చే లోక్ సభ ఎన్నికల నాటికి బలం పుంజుకుని గణనీయమైన ఎంపీ సీట్లు సాధిస్తే కనుక జాతీయ స్థాయిలో బీజేపీ తగ్గిపోతుంది. తమకు మంచి అవకాశాలు ఉంటాయని రాహుల్ ప్లాన్ చేశారు.

మహా ఘట్ బంధన్ జోరు :

ఇక చూస్తే కనుక మహా ఘట్ బంధన్ జోరు అయితే బీహార్ లో కనిపిస్తోంది. ముఖ్యంగా యూత్ లో రాహుల్ అండ్ ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఫీవర్ స్టార్ట్ అయింది అని అంటున్నారు. అదే సమయంలో మైనారిటీ వర్గాల బలం ఈ ఘట్ బంధన్ కి దక్కడం కూడా విశేషంగా ఉంది. దాంతో ఈసారి ఎన్నికల్లో గెలిచేస్తామన్న ధీమా అయితే మహా ఘట్ బంధన్ లో కనిపిస్తోంది. గతంలోనే అత్యధిక సీట్లు సాధించిన ఆర్జేడీ ఈసారి వంద మార్క్ ని సొంతంగా సాధిస్తామని ధీమాగా ఉంది. కాంగ్రెస్ కూడా అత్యధిక సీట్లలో పోటీకి సిద్ధపడుతోంది.

నితీష్ గ్రాఫ్ ఏంటి :

బీహార్ ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ కి యాంటీ ఇంకెంబెన్సీ ఉంది అని అంటున్నారు. ఆయన సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా ఉండడం వల్లనే ఇది జరిగింది అని అంటున్నారు. కొత్త ముఖాన్ని ఎన్డీయే తీసుకుని వస్తే బాగుండేది అన్న చర్చ ఉంది. అయితే జేడీయూకు కోపం వస్తుందని బీజేపీ ఎన్నికల దాకా నితీష్ ఫేస్ తోనే పోవాలని అనుకుంటోంది అంటున్నారు. నితీష్ కుమార్ కి రిటైర్మెంట్ ఇచ్చేస్తారు అని మరో వైపు ఆర్జేడీ విస్తృతమైన స్థాయిలో ప్రచారం చేస్తోంది. అంతే కాదు ఆయన మానసిక స్థితి సరిగ్గా లేదని విమర్శిస్తోంది. బీజేపీ ప్లస్ జేడీయూ మ్యాజిక్ 2020లో అధికారాన్ని కట్టబెట్టింది. ఈసారి సాధ్యమేనా అంటే హెూరా హెూరీ పోరు మాత్రం ఖాయమనే జవాబు వస్తోంది.

మార్పు తప్పదా :

బీహార్ లో ఓటర్లు మార్పు కోరుకుంటున్నారు అని ప్రీ పోల్ సర్వేలు అయితే తెలియచేస్తున్నాయి. బీహార్ లో ఎంపీ ఎన్నికల్లో ఎన్డీయే కి మద్దతు ఇచ్చిన జనాలు ఈసారి కనుక మహా ఘట్ బంధన్ వైపు చూస్తే కనుక చాలా మార్పులు వచ్చేస్తాయని అంటున్నారు. తేజస్వి యాదవ్ ఫ్రెష్ ఫేస్ కావడం గతంలో ఓటమి చెందారు అన్న సానుభూతి ఉంది, ఆయన వస్తే ఏమి చేస్తారో అన్న కుతూహలం వంటివి ప్లస్ పాయింట్లుగా ఉన్నాయని చెబుతున్నారు. నితీష్ విషయం అయితే ఆయన అనుభవం సమర్ధత నిజాయతీ వంటివి ప్లస్ పాయింట్లుగా ఉన్నాయి. అయితే ఏడున్నర పదుల వయసులో ఉన్న నితీష్ ఎన్డీయే కూటమి సీఎం అభ్యర్థిగా ఉండగా మూడున్నర పదుల వయసు కలిగిన యువ నేత తేజస్వి యాదవ్ మహా ఘట్ బంధన్ సీఎం అభ్యర్థిగా ఉన్నారు. ఈ రకమైన పోలిక కనుక జనాల్లో ఉంటే మాత్రం అనూహ్యమైన ఫలితాలే వస్తాయని అంటున్నారు. ఏది ఏమైనా అనుక్షణం ఉత్కంఠ భరితంగా బీహార్ ఎన్నికలు సాగనుందని అంటున్నారు.

# రేవంత్ పాలనకు రెఫరెండమేనా ?



హైదరాబాద్,తెలంగాణాలో కాంగ్రెస్ ని రేసు గుర్రం మాదిరిగా పరుగులు తీయించి ఇక జీవితంలో ఓటమి అన్నదే ఉండదని నిబ్బరంగా ఉన్న బీఆర్ఎస్ ని ఓడించి గద్దె నెక్కిన రికార్డు రేవంత్ రెడ్డిది. తెలుగుదేశంలో ఎదిగి రాజకీయంగా విశేష అనుభవం సంపాదించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మహా సముద్రంలో గజ ఈతగాడుగా ఈదుతూ తాను అనుకున్న లక్ష్యాలను సాధించారు. కాంగ్రెస్ లో ముఖ్యమంత్రిగా ఈ డిసెంబర్ నాటికి రెండేళ్ళు పరిపూర్తి చేసుకోబోతున్నారు. మరో పదేళ్ల పాటు కాంగ్రెస్ దే తెలంగాణాలో అధికారం అని తరచూ ధీమాగా చెబుతూ ఉంటారు రేవంత్ రెడ్డి. అంటే 2034 దాకా కాంగ్రెస్ జెండా తప్ప మరోటి ఎగరదు అన్నది ఆయన మార్క్ జోస్యం అన్న మాట.

జూబ్లీ పరీక్ష :

అయితే రేవంత్ రెడ్డి పాలన విషయంలో జనాలు అభిప్రాయం ఏమిటి అన్నది తెలియజేసే విధంగా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక తోసుకుని వచ్చింది. నిజానికి ఇది ఎవరూ కోరుకున్న ఎన్నిక కాదు. అక్కడ ఎమ్మెల్యే బీఆర్ఎస్ కి చెందిన మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ ఎన్నిక వచ్చింది. దాంతో కాంగ్రెస్ కి ఒక విధంగా సవాల్ గానే చూడాలని అంటున్నారు.

గట్టి పోటీగానే :

మరీ ముఖ్యంగా ఈ సీటు కాంగ్రెస్ ది కాదు, 2023 ఎన్నికల్లో ఇక్కడ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా గోపీనాథ్ గెలిచారు. అంతకు ముందు కూడా ఆయన అదే పార్టీ నుంచి గెలిచారు. ఇక 2014లో టీడీపీ నుంచి గెలిచారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఉన్నారు స్థాన బలం సామాజిక బలం ఆయనకు ఉంది. అంతే కాకుండా ఆయనకు మంచి పేరు కూడా ఉంది. ఆకస్మిక మరణంతో సానుభూతి కూడా దక్కే అవకాశం ఉంది. పైగా ఆయన సతీమణికే బీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది. చాలా ముందుగానే అభ్యర్థిత్వం ప్రకటించడంతో ఆమె జనంలోకి వెళ్ళి తమ వంతుగా ప్రచారం చేస్తున్నారు. ఇక రాజకీయ పార్టీగా బీఆర్ఎస్ కూడా దూకుడు పెంచింది.

బలాబలాలు తీరు ఇలా :

జూబ్లీ హిల్స్ లో టీడీపీకి మంచి బలం ఉంది. అయితే ఆ పార్టీ ప్రస్తుతం ఎన్నికల రాజకీయాల్లో లేదు దాంతో ఆ ఓట్లు ఎటు వెళ్తాయన్న చర్చ ఉంది. అయితే గత ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ కే టీడీపీ ఓట్లు వెళ్లాయని చెబుతారు. ఈసారి కూడా అదే జరిగితే కాంగ్రెస్ కి మరింత ఇబ్బంది అవుతుంది. అయితే కాంగ్రెస్ కి కూడా స్థానికంగా బలం ఉంది. బీసీ కార్డుతో ముందుకు రావాలని చూస్తోంది. ముస్లింస్ ఎక్కువగా ఉన్నారు కాబట్టి మజ్లీస్ మద్దతు తీసుకుంటే గెలుపు సాధ్యమని కూడా లెక్కలేస్తోంది. బీజేపీకి కూడా కొన్ని ప్యాకెట్లలో బలం ఉంది కానీ టీడీపీ మద్దతు దక్కితేనే ఏమైనా చేయగలదు అని అంటున్నారు.

గెలిచి సత్తా చాటాల్సిందే :

ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పనితీరుకి పూర్తి స్థాయిలో ఇది రెఫరెండం కాకపోవచ్చు కానీ ఒక అన్నం మెతుకు లాంటి ఫలితమే అంటున్నారు. అయితే కాంగ్రెస్ కి 2023 ఎన్నికల్లో హైదరాబాద్ పరిసరాలలో పెద్దగా సీట్లు దక్కలేదు. మరి రెండేళ్ళ పాలన తరువాత కాంగ్రెస్ ఏమైనా పుంజుకుందా అన్నది ఒక చర్చ. ఇక రేవంత్ రెడ్డి యువ నేతగా దూకుడుగా ఉన్నారు బీఆర్ఎస్ కి బలం పెరిగిందా లేక తగ్గిందా అన్నది కూడా జూబ్లీ హిల్స్ ఫలితం నిర్ధారిస్తుంది అని అంటున్నారు. ప్రతిపక్షాలకు నో చాన్స్ అని కాంగ్రెస్ అంటోంది. అది రిజల్ట్ లో రీ సౌండ్ చేయాలి.

అద్భుతాలు ఏవీ జరగకపోతే :

ఇక కాంగ్రెస్ లో చూస్తే అంతా కలసి పనిచేయాలి. రేవంత్ రెడ్డి వరకూ అయితే పార్టీలో ప్రభుత్వంలో బలంగానే ఉన్నారు. జూబ్లీ హిల్స్ గెలుపుతో దానిని నిరూపించుకుంటే లోకల్ బాడీ ఎన్నికల్లో మరింత జోష్ వస్తుంది. వ్యూహాలైతే ఆయన దిట్టంగానే రచిస్తున్నారు. చేతిలో అధికారం ఉంది, మందీ మార్బలం ఉంది, పైగా ఉప ఎన్నికలు అంటే అధికారంలో ఉండే పార్టీకే జనాలు ఎక్కువగా పట్టం కడతారు. ఈ రెండేళ్ళ కాలంలో చూస్తే కాంగ్రెస్ మీద పెద్ద ఎత్తున వ్యతిరేకత అయితే లేదని అంటున్నారు. దాంతో అద్భుతాలు ఏవీ జరగకపోతే కాంగ్రెస్ పక్కాగా గెలుస్తుంది అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# జూబ్లీహిల్స్‌లో ఓటు హక్కులేదా.. నమోదు చేసుకోండి!



హైదరాబాద్,హైదరాబాద్‌లోని కీలకమైన అసెంబ్లీ నియోజకవర్గం జూబ్లీహిల్స్ పరిధిలో నివాసం ఉండి.. ఇప్పటికీ ఓటు హక్కులేని వారు.. ఈ నెల 1కి 18 ఏళ్ల వయసు నిండిన యువతీ యువకులు.. కొత్తగా ఓటు హక్కును పొందేందుకు అవకాశం ఉంది. మరో 10 రోజుల పాటు.. కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నట్టు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్.వీ.కర్ణన్ తెలిపారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి హైదరాబాద్ జిల్లావ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు, కొత్త పథకాల అమలు వంటివాటిని నిలుపుదల చేస్తామన్నా రు.అదేసమయంలో కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేవారు.. తక్షణమే ఎన్నికల సంఘం పోర్టల్ లేదా.. నిర్దేశిత న మూనాలో స్థానిక ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసిన కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ఇప్పటి వరకు లేని వారికి మాత్రమే ఈ అవకాశం ఉంటుందన్నారు. మార్పులు, చేర్పులకు అవకాశం లేదన్నారు. కేవలం కొత్తవారికి మాత్రమే ఈ అవకాశం కల్పిస్తున్నట్టు వివరించారు. ఇక, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉన్నట్టు కర్ణన్ తెలిపారు. ఎక్కడా ఎలాంటివివాదాలకు అవకాశం లేకుండా.. ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు వివరించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 3.9 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, వారు ప్రశాంతంగా వచ్చి ఓటు వేసుకునేందుకు ఏ ర్పాట్లు చేస్తామన్నారు. నియోజకవర్గంలో సమస్యాత్మక ప్రాంతాలు ఏవీలేవన్న ఆయన.. సమస్యలు సృష్టించేవారిపై ఎప్పటికప్పుడు నిఘా పెడుతున్నామన్నారు. మొత్తం 139 ప్రాంతాల్లో 407 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈవీఎంల ద్వారానే ఎన్నికల పోలింగ్ జరుగుతుందని ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకదానిని చూపించి ఓటు హక్కువినియోగించుకోవచ్చన్నారు.ఓటరు స్లిప్పులను నేరుగా అందించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నామని కర్ణన్ తెలిపారు.

అమల్లోకి కోడ్!

కేంద్ర ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింద ని కర్ణన్ వివరించారు. ఎక్కడా బ్యానర్లు, ఫ్లెక్సీలు లేకుండా చేస్తామన్నారు. 24 గంటల్లో హైదరాబాద్ వ్యాప్తంగా రాజకీయ పోస్ట ర్లు, బ్యానర్లను తొలగిస్తామని చెప్పారు. పార్టీలు కూడా కోడ్‌ను అనుసరించి ప్రచారం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చే కామెంట్లు.. చేసే పోస్టులపైనిరంతర నిఘా ఉంటుందన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెడితే.. కఠి న చర్యలు తీసుకుంటామన్నారు. కోడ్‌ను ఉల్లంఘించే పార్టీలుఏవైనా సరే.. ఆయా పార్టీల నాయకులపై కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించారు.

# పవన్ మౌనం వెనక అర్థాలు ఎన్నో ?



అమరావతి,జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మౌనంగా ఉంటున్నారు. అది ఇటీవల ఒకటి రెండు బహిరంగ కార్యక్రమాలలో వెల్లడైంది. మంత్రివర్గ సమావేశంలో ముభావంగా ఉన్న పవన్ తాజాగా విజయవాడలో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభ కార్యక్రమంలో మౌనంగానే వ్యవహరించారు. ఆయన తన ప్రసంగంలో సహజ శైలికి భిన్నంగా నెమ్మదిగానే మాట్లాడారు. అంతే కాదు క్లుప్తంగా ముగించేశారు. తన మనోభావాలు ఏమిటి అన్నది వ్యక్తం చేయకుండానే జాగ్రత్త పడ్డారు అని అంటున్నారు.

నేల చూపులతోనే అంతా :

అయితే చంద్రబాబు లోకేష్ మాట్లాడినపుడు మాత్రం ఏ దశలోనూ పవన్ తల ఎత్తి చూడలేదు. పూర్తి మౌనంతో నేల చూపులే చూస్తూ ఉండిపోయారు. ఆయనను చంద్రబాబు పొగిడారు. ఓజీ సినిమా చూశారా అని ఆటో డ్రైవర్లను అడిగి మరీ పవన్ ని హుషారు చేయాలని చూశారు ఇక లోకేష్ తన ప్రసంగంలో పవన్ అన్న అంటూ సంభోదిస్తూ ప్రసంగించారు. ఇలా బాబు లోకేష్ పవన్ గురించి బాగా మాట్లాడినా ప్రశంసించినా ఆయన మాత్రం తల ఎత్తి చూడలేదు సరికదా నేల చూపులే చూస్తూ ఇబ్బందిగా కదులుతూ గడిపారు అని అంటున్నారు. ఇదంతా టీవీలలో మొత్తం లైవ్ లో టెలికాస్ట్ అయినపుడు అంతా చూశారు. ఆ తరువాత కూడా వీడియోలలో ఉంది.

అసెంబ్లీ ఎపిసోడ్ తోనే :

అయితే పవన్ ఈ విధంగా మౌనం వహించడం అంతా అసెంబ్లీలో బాలయ్య ఎపిసోడ్ తోనే జరిగింది అని అంటున్నారు. తాను ప్రాణప్రదంగా ఆరాధించే తండ్రి సమానునిగా చూసే మెగాస్టార్ చిరంజీవి విషయంలో బాలయ్య అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తట్టుకోలేకపోతున్నారు అని అంటున్నారు. అంతే కాదు అసెంబ్లీలో బాలయ్య వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు. చంద్రబాబు స్వయంగా వచ్చి హైదరాబాద్ లోని పవన్ నివాసంలో ఆయనను పరామర్శించారు. అయినా సరే పవన్ లో మాత్రం ఆగ్రహం చల్లారడం లేదని అంటున్నారు. దానికి కారణం బాలయ్య చేత కనీస వివరణ ఇప్పించే ప్రయత్నం టీడీపీ అధినాయకత్వం చేయకపోవడమే అని అంటున్నారు.

పంటి బిగువున భరిస్తూ :

ఇదిలా ఉంటే పవన్ తన మనో వేదనను కొందరు సన్నిహితులతో పంచుకున్నట్లుగా చెబుతున్నారు. తాను పంటి బిగువున అన్ని భరిస్తున్నాను అని ఆయన అన్నట్లుగా చెబుతున్నారు. కూటమి ఐక్యత కోసం అలాగే మరోసారి జగన్ అధికారంలోకి రాకుండా చూడడం కోసం తాను అన్నీ తగ్గి అడుగులు వేస్తూంటే దానికి టీడీపీకి చెందిన వారు కొందరు తేలికగా తీసుకుంటున్నారని పవన్ తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లుగా ప్రచారం సాగుతోంది. రాష్ట్రం ముఖ్యమనుకుని తాను దేనినీ పట్టించుకోవడం లేదని ఆయన అన్నట్లుగా చెబుతున్నారు.

మంచితనానికి ఫలితం :

తాను మంచితనంగా ఉంటే అది చేతగానితనంగా చూస్తున్నారా అన్న బాధ ఆగ్రహం కూడా ఆయనలో వ్యక్తం అవుతోంది అని అంటున్నారు. తన మంచితనం తనకూ పార్టీకి శాపంగా మారుతోందా అన్న ఆవేదన కూడా ఆయన వ్యక్తం చేశారని అంటున్నారు. పదవుల దగ్గర నుంచి ఏ విషయంలోనూ తాను ఎపుడూ డిమాండ్ చేయకుండా సర్దుకునిపోతున్నా కూడా ఈ రకమైన స్పందన రావడమేంటి అని ఆయన వాపోతున్నారని అంటున్నారు.

అక్కడ టీడీపీనే :

ఇక తన సొంత నియోజకవర్గం పిఠాపురంలో కూడా టీడీపీనే ఎదురు నిలిచి ఇబ్బందులు పెడుతోంది అన్నది కూడా ఆయన ఆవేదనగా ఉంది అంటున్నారు. వైసీపీ కంటే టీడీపీతోనే అక్కడ పోరాడాల్సి వస్తోంది అని జనసేన నేతలు చెబుతున్నారని అంటున్నారు. ఇలా పవన్ అయితే నిర్వేదంతో ఉన్నారని అంటున్నారు. ఆయనలో దాగిన ఈ ఆవేదన తగిన సమయంలో బయటపడి బద్ధలవుతుందా లేక ఈ లోగా కూటమిలో సర్దుబాట్లూ దిద్దుబాట్లూ జరుగుతాయా అన్నది అయితే చర్చగా ఉంది. ఏది ఏమైనా బాలయ్య అసెంబ్లీ ఎపిసోడ్ అయితే కూటమిలో చిచ్చు రాజేసింది అని అంటున్నారు. మరి అది ఆరుతుందా లేక రాజుకుంటూ ఇలాగే రగిలి ఏదో రోజు మంట రేపుతుందా అన్నది కాలమే చెప్పాలని అంటున్నారు.

# కార్పొరేషన్ల సొమ్ము దారి మళ్లుతోందా ..!



న్యూఢిల్లీ,రాష్ట్ర ప్రభుత్వాలకు పథకాలు అమలు చేయడం పెద్ద ప్రయాస. కానీ, తప్పదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం.. ప్రభుత్వాలు ప్రయత్నిస్తాయి. ఒకవేళ అమలు చేయకపోతే.. ప్రజలు ఎక్కడ బాధిస్తారోనన్న బెంగ కూడా వెంటాడుతుంది. ఇప్పుడు.. అలాంటి సమస్య రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కనిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వాలు సంసిద్ధులై.. నగదును పంపిణీ చేస్తున్నాయి. అయితే.. ఈ నిధులు అంత తేలికగా అయితే రావుకదా!. లెక్క పత్రం ఉండాల్సిందే. కేంద్రం పెద్దగా ఏమీ ఇవ్వడం లేదు. ఇచ్చినా లెక్కలు చెప్పాలి. ఇలా.. సంక్షేమ పథకాలకు ప్రత్యేకంగా సొమ్ములు వెచ్చే పరిస్థి తి లేకపోవడంతో ప్రభుత్వం కార్పొరేషన్లకు కేటాయించిన సొమ్ములను పథకాలకు మళ్లిస్తోందన్న చర్చ సాగుతోంది. కొన్నాళ్ల కిందట తెలంగాణలో కూడా.. ఇదే తరహా చర్చ వచ్చింది. ఇప్పుడు ఏపీలో మరోసారి కార్పొరేషన్లకు చెందిన సొమ్ములను ఉచిత పథకాలకు వెచ్చించారన్న వాదన వినిపిస్తోంది.వాస్తవానికి అన్నదాత సుఖీభవ నుంచే ఈ చర్చ సాగడం ప్రారంభమైంది. అప్పట్లోనే నిధులు చాలక.. ఇతర కార్పొరేషన్లకు కేటాయించిన సొమ్ములను సంక్షేమ పథకాలకు మళ్లించారని తెలిసింది. తాజాగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించారు. దీనికింద.. ఆటో డ్రైవర్లకు రూ.15000 చొప్పన పంపిణీ చేశారు. అయితే.. వారికి వచ్చిన నిధులకు సంబంధించిన మెసేజ్‌లో కాపు కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ కు సంబంధించిన నిధులు అని ఉండడం అవాక్కయ్యేలా చేసింది.

ఏంటి నష్టం..?

అంటే.. కార్పొరేషన్‌ల కోసం కేటాయించిన సొమ్మును ఆటో కార్మికులకు ఇచ్చారన్నది సుస్పష్టం. అయి తే.. దీనిపై భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్ల ద్వారా అయినా.. పేదలకు, లబ్ధి దారులకే కదా.. నిధులు ఇవ్వాలి.. ఇప్పుడు అదే పని చేశామని.. ఓ మంత్రి చూచాయగా వ్యాఖ్యానించారు. కానీ.. కార్పొరేషన్లు ఒకవైపు నిధుల్లేక కార్యక్రమాలు కూడా నిర్వహించలేని పరిస్థితి ఏర్పడుతోందని.. కాపు కార్పొరేషన్ చైర్మన్గా ఉన్న కొత్తపల్లి సుబ్బారాయుడే ఇటీవల వ్యాఖ్యానించారు. ఇప్పుడు వారి నిధులను వాడేయడం.. దీనికి సంబంధించి ఫోన్లకు సందేశాలు రావడంతో సర్కారుకు ఇరకాటమనే చెప్పాలి.

## రాయదుర్గంలో ఎకరా 177కోట్లు

హైదరాబాద్,టీజీఐఐసీ నిర్వహించిన వేలంలో రాయదుర్గంలోని భూమికి రికార్డు ధర లభించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికింది. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని టీజీఐఐసీ వేలం వేసింది. దీంట్లో పాల్గొన్న ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అత్యధిక ధరతో 7.6 ఎకరాల భూమిని సొంతం చేసుకుంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు 6కోట్లు ఖర్చు



హైదరాబాద్,కేంద్ర ఎన్నికల సంఘం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల చేయడంతో హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పరిధిలోని పొలిటికల్ అడ్వర్టయిజ్‌మెంట్లు తొలగిస్తున్నా మని చెప్పారు. నవంబర్ 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. దివంగత నేత మాగంటి గోపినాథ్ మృతితో ఖాళీ అయిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ఈసీ వెల్లడించింది. జూబ్లీహిల్స్ బైపోల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ సీపీ సజ్జనార్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణకు రూ.6 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. జూబ్లీహిల్స్?లో మొత్తం 4 లక్షల ఓటర్లు ఉన్నారని.. కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. 2025, నవంబర్ 14న యూసఫ్ గూడలోని కోట్ల విజయ్ భాస్కర్ స్టేడియంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఎన్నికకు సంబంధించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరిపడా ఈవీఎంలు అందుబాటులో ఉన్నాయని.. ఫస్ట్ లెవెల్ ఈవీఎం చెకింగ్ కూడా పూర్తయిందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ తప్పకుండా పాటించాలని.. మీడియా కూడా ఎలాంటి ఫేక్ న్యూస్ టెలికాస్ట్ చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. అభ్యర్థులు తప్పకుండా తమపై ఉన్న కేసుల వివరాలను న్యూస్ పేపర్లు, న్యూస్ చానెల్స్‌లో పబ్లిష్ చేయాలని సూచించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com